# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్
- చెన్నూర్ పట్టణంలో ఇంటింటా మ్యానిఫెస్టో కరపత్రాల పంపిణీ
- అన్ని మండలాల్లో నాయకుల విస్తృత ప్రచారం



చెన్నూర్ : బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్



కోటపల్లి : షట్‌పల్లిలో ప్రచారం చేస్తున్న నియోజకవర్గ కోఆర్డినేటర్ శశిపాల్ రెడ్డి

చెన్నూర్, అక్టోబర్ 29: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్ అన్నారు. చెన్నూర్ పట్టణంలోని 13వ వార్డులో బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌తో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో గడపగడపకూ తిరుగుతూ బీఆర్ ఎస్ పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పట్టణంలో చేపట్టిన పలు అభి వృద్ధి పనులను వివరిస్తూ పట్టణ ప్రగతి కోసం మరోసారి బీఆ ర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, కేసీఆ ర్‌ను మూడవ సారి సీఎం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో వార్డుకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు..**

**-బీఆర్‌ఎస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముల్కల్ల శశిపాల్ రెడ్డి**

కోటపల్లి, అక్టోబర్ 29 : తెలంగాణలో బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని బీఆర్‌ఎస్ చెన్నూర్ నియోజకవర్గ కోఆర్డి నేటర్ ముల్కల్ల శశిపాల్ రెడ్డి అన్నారు. కోటపల్లి మండలం లోని షట్‌పల్లి గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ పుప్పి రెడ్డి రాంరెడ్డి, ఉప సర్పంచ్ గోనె మోహన్ రెడ్డితో కలిసి బీఆ ర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి ఎనలేని ఆదరణ లభిస్తున్నదన్నారు. చెన్నూర్ ఎమ్మె ల్యేగా బాల్క సుమన్ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యేగా బాల్క సుమన్ అధిక మెజార్టీతో గెల వడం ఖాయమని, రాష్ట్రంలో మూడవసారి కేసీఆర్ సీఎం కానున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ నాయకులు వేముల రాజం, సలీం, పుప్పాల సతీశ్, మాదరి సుధాకర్, కాపిరపు బాపు, మద్దూరి గట్టయ్య, అడాయి శేఖర్, కొట్రంగి అర్జయ్య, పుప్పాల సుధాకర్, ఉప్పట్ల లచ్చన్న, రాళ్లబండి శ్రీనివాస్, కుందారపు సమ్మయ్య, దుర్గం శంకర్, బబ్బు, సోహెల్, మధూకర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నూర్ మండలంలో..**

చెన్నూర్ రూరల్ అక్టోబర్ 29: చెన్నూర్ మండలంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌తోనే మరింత అభివృద్ధి సాధ్య మవుతుందని మాజీ జడ్పీటీసీ బెల్లంకొండ కరుణాసాగర్ రావు అన్నారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అదేశాల మేరకు ఆస్నాద్ గ్రామంలో ఆయన బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో బాల్క సుమన్ ఎమ్మెల్యేగా మరో సారి అధిక మెజారిటీతో గెలవాలని ప్రత్యేక పూజలు చేశారు. కిష్టంపేట, ఒత్కులపల్లి, కొమ్మెర, ఎర్రగుంటపల్లి, ముత్తరా వుపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో లతో ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రవేశ పెట్టిన పథకాలను ఒక్కొక్కటిగా గ్రామస్తులకు వివరిం చారు. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్, బీజేపీలను, ఆ పార్టీల నాయకులను గానీ నమ్మవద్దని తెలిపారు. ఎన్నికల సంద ర్భంగా నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతా నికి కృషి చేయాలని, సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకువెళ్లాలని మాజీ జడ్పీటీసీ బెల్లంకొండ కరుణాసాగర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అయిత పార్వతి, అన్నల మానస, బుర్ర రాకేశ్‌గౌడ్, మాడ సుమలత, ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి సత్యనారాయణ, నాయకులు అయిత సురేశ్ రెడ్డి, మాడ మాధవ రెడ్డి, తుపాకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి పట్టణంలో..**

మందమర్రి, అక్టోబర్ 29: మందమర్రి మున్సిపాలిటీ పరిధి లోని వివిధ వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు యాపల్, 22వ వార్డు అంగడిబజార్ ఏరియా, సీఎస్పీ రోడ్డు ఏరియా, 12వ వార్డు ఒకటవ జోన్ కార్మిక కాలనీలు, 3వ వార్డు ఫిల్టర్‌బెడ్ ఏరియాల్లో బీఆర్‌ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కార్యక ర్తలు ర్యాలీలు నిర్వహించడంతో పాటు ఇంటింటికీ వెళ్లి బీఆ ర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను అందజేసి బీఆర్‌ఎస్ మద్దతు ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేసి చెన్నూర్ నియోజక వర్గంతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధి కొనసాగింపులో భాగస్వా ములు కావాలని ప్రజలను కోరారు. నవంబర్ 7న సీఎం, బీఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నియోజకవర్గ పర్యటన సందర్భంగా సింగరేణి ఉన్నత పాఠ శాల అవరణలో ఏర్పాటు చేస్తున్న ప్రగతి నివేదన సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోకుండా నవంబర్ 30న జరగనున్న శాసన సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేసి ప్రభుత్వ విప్, , చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలి పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్, మహిళా విభాగం, యూత్, సోషల్ మీడియా వారియర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెన్నూర్ రూరల్ : ప్రచారం చేస్తున్న మాజీ జడ్పీటీసీ బెల్లంకొండ కరుణాసాగర్ రావు



మందమర్రి : 12వ వార్డులో..



మందమర్రి : ఫిల్టర్‌బెడ్ ఏరియాలో..



మందమర్రి : అంగడిబజార్ ఏరియాలో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచార ర్యాలీ

## కాంగ్రెస్, బీజేపీతో ఒరిగేదేమీ లేదు



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ జడ్పీటీసీ బీ కరుణాసాగర్ రావు

చెన్నూర్ రూరల్, అక్టోబర్ 29: కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో ఎప్పటికీ నష్టమేనని చెన్నూర్ మాజీ జడ్పీటీసీ బెల్లంకొండ కరుణాసాగర్ రావు అన్నారు. మండలంలోని ఆస్నాద్ గ్రామంలో కరుణాసాగర్ రావు ఆధ్వర్యంలో పలువురు ఇతర పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో చెన్నూర్ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అభ్యర్థులు కూడా లేరని తెలిపారు. ఎన్నికల్లో బాల్క సుమన్ గెలుపుఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కలిగే నష్టాలు రైతులు, మహిళలకు, యువకులకు తెలుసని, అలాంటి పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని పేర్కొన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బాల్క సుమన్‌కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలువాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్, నాయకులు ఇంగిలి రవి కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎం యోగేశ్వర్‌కు కలెక్టర్ అభినందన



యోగేశ్వర్‌ను అభినందిస్తున్న కలెక్టర్

కోటపల్లి, అక్టోబర్ 29 : ఓటర్లలో చైతన్యం తీసుకురావడానికి, ఓటు హక్కు విలువను చాటి చెప్పేందుకు ఓటర్ల చైతన్య గీతాన్ని రాయనున్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత, జిల్లా విద్యాశాఖ పర్యావరణ శిక్షకులు, పారుపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గుండేటి యోగేశ్వర్‌ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఎన్ని కల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు, ఓటర్లలో చైతన్యం నింపేందుకు యోగేశ్వర్ పాట రాస్తుండగా, పాట నేపథ్యంపై కలెక్టర్‌కు యోగేశ్వర్ వివరించారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు గ్రామాల్లో అవ గాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పాటల ద్వారా ఓటర్లను చైతన్యవంతులను చేయనున్నట్లు యోగేశ్వర్ వివరించారు.

## తెరుచుకున్న ఆలయాలు

చెన్నూర్ టౌన్, అక్టోబర్ 29 : చంద్రగ్రహణం సందర్భంగా చెన్నూర్ పట్టణంలో శనివారం మూసివేసిన ఆలయాలు ఆదివారం తెరుచు కున్నాయి. శనివారం అర్ధరాత్రి 1.05 నిమిషాలకు గ్రహణం ప్రారం భమై, రాత్రి 2 గంటల 23 నిమిషాలకు పూర్తయింది. ఆదివారం ఆలయాలను శుద్ధిచేసి దర్శనానికి అనుమతించారు.

## కాగడహారతి ప్రారంభం

చెన్నూర్ టౌన్, అక్టోబర్ 29 : చెన్నూర్ పట్టణంలోని శివాలయంలో కాగడహారతి ఆదివారం ప్రారంభమైంది. ఆశ్వయుజమాసం పౌర్ణమి తర్వాత రోజు నుంచి కార్తిక పౌర్ణమి వరకు తెల్లవారుజామున కాగ డహారతి నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నట్లు ఆలయ ప్రధా నార్చకుడు జక్కెపల్లి హిమాకర్ శర్మ తెలిపారు. తెల్లవారుజామున ప్రారంభమై ఉదయం 6 నుంచి 6.30 గంటల వరకు పూర్తవుతుం దని, భక్తులు అధిక సంఖ్యలో వస్తారని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా విద్యార్థులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పీడీ, పీఈటీలు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 29 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి యోగా పోటీలలో జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పరిమల తెలిపారు. అండర్ – 14 విభాగంలో ఎన్ మని తేజ, అండర్ – 17 విభాగంలో ఎస్ హర్మీత్ సాయి ప్రతిభ కనబర్చి స్టేట్ లెవల్ యోగా పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరిని పీడీ రవి, పీఈటీ తిరుపతి అభినందించారు.